THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 — సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd. No. H 92

సంపుటి: 18 సంచిక: 307 ** హైద్రాబాద్, బుధవారం, 24-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

మైసూరు గ్రామాలలో కాల్పులు: ముగ్గురి మృతి

బెంగుళూరు, నవంబరు 23

గత రెండు దినాలుగా మండ్యా జిల్లాలోని రెండు గ్రామాల్లో అల్లర్లు లేపిన మూకలపై పోలీసులు కాల్పులు సాగించగా ముగ్గురు చనిపోయారు 2వేల మంది ధాంగూర్ అను గ్రామములో ఇండ్ల మీద,వ్యక్తులమీద విచక్షణారహితమైన దాడులు జరుపగా కాల్పులు జరిగాయి. ఆదివారమునాడు ఇట్టవహల్లి అను గ్రామములో పోలీసులపై మూకలు దాడులు జరుపగా కాల్పులు సంభవించాయి. ప్రస్తుతము పరిస్థితి అదుపులో ఉంది.

తక్షణం విద్యుచ్ఛక్తి కోత అమలుకుతెస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్, నవంబరు 28

పారిశ్రామిక వినియోగదారులకు 20 శాతం విద్యుత్ సరఫరా తగ్గిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నేడు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రమంతటా ఈ ఉత్తర్వులు తక్షణము అమలులోకి వస్తాయి. వర్షాలు సరిగా కురియక రిజర్వాయర్లలో నీరు తక్కువై విద్యుదుత్పత్తి పరిస్థితి దిగజారిపోవడం అమలు జరుగుతున్న ఈ కోతవల్ల వీధి దీపాలు సగము తగ్గిస్తున్నారు, అలంకరణ దీపాలు వినియోగానికి అనుమతించబడవు.

భారతభూభాగంమీద క్లెయిములన్నీ పాకిస్తాన్ వదలుకోవల్సిందే

పరివాలయ సమావేశ మందిరంలో జాతీయ పాడుపు ఉద్యమపు రాష్ట్ర సలహా సంఘ సమావేశాన్ని 23 వ తేదిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు.

శాసనమండలిలో మళ్ళీ వాకౌట్

ఆంధ్రవిశ్వవిద్యాలయచట్టసవరణబిల్లుకుఆమోదం

హైదరాబాదు, నవంబరు 28

ప్రభుత్వం తెచ్చిన సవరణలకు తీవ్ర ప్రాతికూల్యం దృష్ట్యా ప్రతిపక్షాలవారు నేడుకూడా వాకౌట్ జరిపిన అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఆంధ్రవిశ్వవిద్యాలయ చట్ట సవరణబిల్లు ఆమోదింపబడింది. రేపు శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా యూనివర్సిటీ చట్టాల సవరణల బిల్లుల్ని శాసనమండలి పరిశీలిస్తుంది.

సెనేటులోన్నుకొన్నముగ్గురినుండి కాకతీయ నేరుగా వైస్‌ఛాన్సలరే నియమించే క్లాజుపట్ల, విద్యావేత్తల ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తూ సెనేటు, సిండికేట్ల స్వరూపాల్ని మారుస్తున్న క్లాజుల పట్ల పక్షులు తీవ్రంగా విమర్శలుచేశారు

ఛాన్సలర్ తాను నామినేట్ చేసిన వ్యక్తి విచారణ జరిపిన తరువాత వైస్‌ఛాన్సలర్‌ను తొలగించే అధికారము కల్పిస్తూ ఉన్న క్లాజును ప్రభుత్వము స్వల్పముగా సవరించి హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాగల వ్యక్తి విచారణ అనంతరం వైస్‌ఛాన్సలర్‌ను తొలగించడమనే నిర్ణయం [illegible] యింది. యూనివర్సిటీలతో సంప్రదించి పాలసీ వ్యవహారాలలో ప్రభుత్వము ఆదేశము [illegible] సవరణ ప్రభుత్వము ఇచ్చే ఆదేశాలు ప్రధానముగా యూనివర్సిటీ విద్యావర్ధతి, బోధనాశాస్త్ర, పట్టభద్రానంతర శిక్షణల స్థాపన మున్నగువాటికి సంబంధించి ఉండేట్లు నిర్ణయించబడింది.

వైస్‌ఛాన్సలర్ల అధికార కాల పరిమితి ఇప్పటివలె ఐదేళ్లుగానే ఉంచాలని ప్రతిపక్షాలవారు సవరణలు తెచ్చినా వీగిపోయి చివరకు మూడేళ్లుగా శాసనమండలి ఆమోదించింది.

స్వతంత్ర ప్రతిపత్తి విషయములో ప్రభుత్వతో కలము ఉండలేదనీ కేరళలో అనుభవము దృష్ట్యా ప్రభుత్వము కోరినవారి బోధనాభావను మార్చడానికి యూనివర్సిటీలు నిరాకరించకుండా ఉండేందుకుగాను కొన్ని అధికారాల్ని ప్రభుత్వము ఉంచుకోవలసి వచ్చిందని అన్నారు. సిండికేట్‌లో రెండు స్థానాల్ని శాసనసభ్యులకు కేటాయించాలన్న నిబంధన పరో అధికారం కోసము కాదనీ యూనివర్సిటీ వ్యవహారాలతో తగు పరిచయము ఉండడా విశేషని ముఖ్యమంత్రి పరిశీలించారు.

సెనేటు ఆందోళన కొనసాగింపు

నేడు రెండవ దినం అత్యవసర సమావేశం జరిపి కూడా యూనివర్సిటీల సవరణ బిల్లులపట్ల ప్రభుత్వము తన వైఖరిని ఈతుది క్షణములోనైనా మార్చుకోవాలని అభ్యర్థించింది. సెనేటు తనఆందోళనను కొనసాగించాలని నిర్ణయించింది. కాము సూచించిన మేరకు ప్రభుత్వ కాలించిన సవరణల్ని సెనేటు గుర్తించింది. అయినా ఈసవరణలు సెనేటు వైఖరికి సరిపడనట్లులేనని కూడా పేర్కొనబడింది.

వైస్‌ఛాన్సలర్‌ను తొలగించాలన్న ఉద్దేశం ప్రభుత్వానికిలేదనీ ఇప్పుడున్న వైస్‌ఛాన్సలర్ల అధికార కాలపరిమితిని తగ్గించాలన్న ఉద్దేశమూలేదనీ ముఖ్యమంత్రి తనకు చెప్పారని ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ డా॥ డి. ఎస్. రెడ్డి సెనేటు సమావేశంలో చెప్పారు. సెనేటు సూచనలను గౌరవించి తన వైఖరిని సాధించుకోడానికి కృషి సాగించాలని శ్రీయుతులు డా॥ ఎస్. వి. సుబ్బారావు, ప్రొ॥ జి. మాధూర్, డా. జి. ఎస్. మేల్కోటే, రాజా రామేశ్వరరావు, జి. ఎస్. పురాణిక్ ప్రభృతులు కోరారు.

మనజవానుల కు శాసనసభ ప్రశంసలు

దేశ ప్రజాసమాయత్త సమైక్యతల శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి అభిభాషణ

హైదరాబాద్, నవం 28

పాకిస్తాన్‌తో యుద్ధంలో దేశ సమగ్రతను, స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థనూ పరిరక్షించేందుకు అసాధారణ ప్రతిభా సాహసాల్ని చూపిన మన సైనిక వీరులను అభినందిస్తూ నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ జోహార్లర్పించింది.

మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సభవారు రెండు నిమిషాలుపాటు నిలువబడి మౌనం పాటించారు.

దేశసంరక్షణ దీక్షలో దురాక్రమణదారును తరిమివేయడానికి గైకొనవల్సిన సర్వచర్యలపట్ల యావత్తు దేశమూ ప్రధానికి అండగా నిలుస్తుందని నేడు శాసనసభ పక్షగీవంగా ఆమోదించిన తీర్మానంలో స్పష్టపరుపబడింది. కాశ్మీరును కబళించాలని పాకిస్థాన్ కావించిన జాహోటపు దురాక్రమణను శాసనసభ నిరసించింది. పాకిస్థాన్ యుద్ధ విరమణ ఉల్లంఘనలు, టిబెట్ సరిహద్దులలో చైనా కవ్వింపు చర్యలుచూస్తూ ఇంకా భారతదేశంమీద యుద్ధమేఘాలు తొలగిపోలేదని తీర్మానంలో హెచ్చరికస్మరింపజేయబడింది.

పాకిస్థాన్ దురాక్రమణకు అగ్రో అమెరికన్ సామ్రాజ్యవాద శక్తులు ప్రోత్సాహం కారణమనీ పాకిస్థాన్‌కు ఆ దేశాలు ఆయుధ సహాయమునేసి యుద్ధాన్ని రెచ్చగొట్టాయనీ ఈ సందర్భంగా ప్రదర్శించిన వైఖరి ప్రశంసనీయమనీ తీర్మానానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు సవరణ తెచ్చారు. కామన్వెల్త్‌నుండి భారతదేశం వైదొలగాలని శ్రీ వాజిలాల గోపాలకృష్ణయ్య మరో సవరణ తెచ్చారు. ఈ రెండు సవరణలూ తుదకు ఉపసంహరింపబడ్డాయి.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మన జవాన్ల సాహసాన్ని దేశభక్తినీ ప్రశంసించారు. యుద్ధ సమయంలో దేశంలో తెలెత్తిన ఐక్యతాస్ఫూర్తి దేశానికి శ్రీరామరక్షగా నిలవాలన్నారు దేశ నాయకులు ప్రదర్శించిన సుదృఢ విదేశ నీతిని నాయకులు అభినందించారు. బ్రిటన్ ప్రభుత్వం, కతిలు అనుసరించిన వైఖరిని విమర్శించి పాటించే పాత విధానాన్ని ముఖ్యమంత్రి విమర్శించారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఇప్పటి పాకిస్థాన్ యుద్ధవిరమణ ఉల్లంఘనలు సీటో, సెంటో కూటముల ద్వారా పాకిస్థాన్‌కు అందిన ఆయుధ సహాయం పరిణామాలేనని ఆరోపించారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం భారత దేశ స్వాతంత్ర్య ప్రకటనట్ల బ్రిటన్ ఇంకా అసూయాపరత్వం వదలినట్లు లేదనీ ఇందుకుపాకిస్థాన్‌కు అది ఇచ్చిన మద్దతు నిదర్శనమని అన్నారు.

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ తీర్మానామోదంద్వారా రాష్ట్రశాసనసభ తమ పవిత్ర బాధ్యతను నెరవేర్చుతున్నదన్నారు. పాకిస్థాన్ బట్టబయలు చూపబడిన 150 కోట్ల రక్షణవ్యయాన్నిబట్టి ఇంకా పాకిస్థాన్ యుద్ధోన్మాదంతోనే వ్యవహరిస్తున్నట్లుతేలుతున్నదనీ, పాకిస్థాన్‌ను, చైనాను కూడా ఎదుర్కొని దేశ స్వాతంత్ర్యాన్ని మనం నిలబెట్టుకోగల దీక్ష పూనిఉన్నామని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శ్రీయుతులు సి. కొండయ్య, గౌతు లచ్చన్న, దశరథరెడ్డి, వి. రామచంద్రారెడ్డి, వి. సత్యనారాయణ, సి. డి. నాయుడు, రామగోపాలరెడ్డి, ఎస్. ప్రసాదరావు కమాలుద్దీన్ అహ్మద్, టి. కె. ఆర్. శర్మ, ఎ. శ్రీకృష్ణ మున్నగువారుకూడా ప్రసంగించారు.

... ...

మహారాష్ట్రలో 8జౌళిమిల్లుల మూసివేత

మరో 6 మిల్లులు కూడా మూసివేసే పరిస్థితి

నాగపూర్, నవంబర్ 28

మహారాష్ట్రలోని 8 వస్త్రమిల్లులు కార్మికులు నిరుపాధులయ్యారనీ నేడు మహారాష్ట్ర శాసనమండలిలో పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ బి.డి. పాటిల్ తెలియజేశారు మరో ఆరు వస్త్రపు మిల్లులుకూడా మూసివేయబడగల స్థితిని సూచిస్తున్నాయనీ అవికూడా మూతబడితే మరో 27284 మంది నిరుపాధికులవుతారనీ ఆయన అన్నారు.

ఆర్థికమైన ఇబ్బందుల్లో ఉన్నమిల్లులకు రాష్ట్రప్రభుత్వము సహాయము చేసేవిధానము ఆలోచనలో ఉన్నట్లు ఆయన చెప్పారు.

ఇండో-పాక్ యుద్ధ నష్టాల వివరాలు

రాజ్యసభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవం 28

ఇటీవలి ఇండో-పాకిస్థాన్ యుద్ధములో చనిపోయిన భారత సైనికుల సంఖ్య 2226అనీ గాయపడినవారి సంఖ్య 7870అనీ నవంబరు 16వరకు అందిన సమాచారం ఆధారంగా నేడు రాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ తెలిపారు. యుద్ధ ఖయిదీలుగా పట్టుబడిన భారత జవాన్లసంఖ్య ఇంకా ఇతమిద్ధంగా తెలియరాలేదుగాని 189మంది అని మాత్రం తెలిసిందని రక్షణమంత్రి అన్నారు.

చనిపోయినవారిలో 161 మంది, గాయపడినవారిలో 412మంది సైనికాధికారులున్నారు.

ఈయుద్ధంలో చనిపోయిన పాకిస్తానీ సైనికుల అంచనా 5800అనీ మరో 1600 భారతీయ జవాన్లు కనబడడంలేదనీ ఒక అనుబంధ ప్రశ్నకు రక్షణమంత్రి రాజ్యసభలో జవాబిచ్చారు.

మరోప్రశ్నకు శ్రీ చ్యవన్ సమాధానమిస్తూ 193 పాకిస్థానీ టాంకులు మన స్వాధీనంలోఉన్నాయనీ వాటిలో 89వాడుక చేసేందుకు అనువైనవేననీ అన్నారు మొత్తం 475 పాకిస్తానీ టాంకులు ఈయుద్ధకాలంలో పాకిస్తానుకు నష్టమైనట్లాయన చెప్పారు. 78 పాకిస్తానీ విమానాలు కూల్చబడ్డాయి. మరికొన్ని విమాన స్థావరాల్లో ధ్వంసం చేయబడ్డాయని కూడా రక్షణమంత్రి అన్నారు.

భారతవిమానాలు 28కూలిపోయాయనీ 8 టాంకులు నష్టమయ్యాయనీ శ్రీ చ్యవన్ అన్నారు మరో 48టాంకులు మరమ్మతు లైన తర్వాత వాడుకకు అనువుగా ఉండగలవన్నారు.

కేంద్ర రక్షణమంత్రిత్వశాఖకు అనుబంధించి యుద్ధవార్తల విలేఖరిగా ఎవ్వరూ గుర్తింపబడలేదని కూడా శ్రీ చ్యవన్ అన్నారు. యుద్ధవిరమణకు ముందు 121మంది భారతీయ విలేఖరులను 16గురు విదేశీ విలేఖరులను జమ్మూ-కాశ్మీర్, పంజాబ్, సిక్కిం యుద్ధరంగాల అగ్రస్థావరాలకు భారతప్రభుత్వం కొంపోయిందనీ యుద్ధవిరమణ అనంతరం 177 భారతీయ విలేఖరులు 57గురు విదేశీ విలేఖరులు వివిధ అగ్రస్థావరాల్లో పరర్యటించారనీ శ్రీ చ్యవన్ వ్యాఖ్యపూర్వకంగా జవాబిస్తూ చెప్పారు.

యుద్ధసమయంలో 8మంది సివిల్ జాహజాల క్లీనర్లు,డ్రయివర్లు సైనిక విభాగంలోకి గైకొనబడి చనిపోయారనీ వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించే ఉత్తర్వులు జారీ అవుతున్నాయని కూడా శ్రీ చ్యవన్ చెప్పారు.

ఇంకొక ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ చ్యవన్ నాగ విప్లవకారులవద్ద లభించే ఆయుధాలన్నీ బ్రిటన్, అమెరికా, జపాన్‌లలో తయారైనవనీ వారు పాకిస్థాన్‌నుండి తెచ్చుకున్న ఆయుధాలు రెండోప్రపంచ యుద్ధకాలము నాటివని పేర్కొన్నారు -- ...

లండన్ దుకాణంలో 5 లక్షల పౌన్‌ల విలువ నగల చోరీ

లండన్, నవంబరు 28

స్థానిక ఫ్యాషనేబుల్ బంగారు నగల దుకాణములో గత శనివారము రాత్రి జరిగిన దొంగతనంలో దొంగలు దాదాపు 5 లక్షల పౌండ్ల విలువచేసే నగలను దొంగిలించి తీసికెళ్ళారు ఇది బ్రిటిష్ చరిత్రలోనే ఒక పెద్ద దొంగతనమని పోలీసులు చెబుతున్నారు.

జరిగిన దొంగతనములో పోయిన సొమ్మును అంచనా వేయడానికి ఇంకా కొన్ని రోజులు పడుతుంది. అప్పుడు బహుశా ఈమొత్తం మరింత పెరిగి పోవచ్చునని స్కాట్‌లాండ్ యార్డ్ నేరపరిశోధకశాఖ వెల్లడించింది.

కెన్సింగ్టన్ విధిలో ఉన్న ఈసొమ్ముల దుకాణములోకి దొరబడ డానికి దొంగలు ఒకడూప్లికేట్ తాళము చెవిని ఉపయోగించారు. ముఖ ద్వారాన్ని తెరిచి లోనికి ప్రవేశించారు. సొమ్ములు ఉన్న ఇనప్పెట్టెలను ఆక్సిటేలీన్ టార్చిలైటులద్వారాకాల్చి తెరిచారు. వాటిలోనుండి నెక్లెసులను, బ్రాస్‌లెట్‌లను, చెవిరింగులను, డిలెక్స్ వేళి గడియారాలను, ఇంకా ఇతర వెండి వస్తువులను మూటగట్టుకొని బయట పడ్డారు.

ఈదొంగలను పట్టుకోడానికి పోలీసులు తమ వేటను ప్రారంభించారు దొంగల ఆచూకీని తెలిపిన వారికి 80 వేల పౌండ్లను బహుమానముగా ఇస్తామని దుకాణమువారు ప్రకటించారు.

ఇంగ్లాండ్‌లో ఇంతకు పూర్వము జరిగిన ప్రఖ్యాత రైలు దోపిడిలో దొంగలు 80 లక్షల పౌండ్లను దోచుకున్నారు. ఆదోపిడి తరువాత యీ దొంగతనము బ్రిటిష్ చరిత్రలో రెండోదిగా ప్రసిద్ధి కెక్కింది.

అయూబ్ తో చర్చలకు ఇదే ప్రాతిపదిక అని శాస్త్రి

కాశ్మీర్ పరిష్కారమే ఉభయదేశాలపట్ల స్నేహం కుదురుస్తుందనేవైఖరి అంగీకారం కాదని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 28

సోవియటు రష్యా నుండి రెండు దినాల క్రితం కొత్తగా అందిన సందేశాన్ని తాము సిద్ధాంత రీత్యా పాటించి తాష్కెంటులో అయూబ్‌ఖాన్‌నుకలిసి ఇండో పాక్ సంబంధాల విస్తృతప్రాతిపదికను గురించి చర్చలు జరుపడానికి అంగీకారం తెలిపినట్లు నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి స్పష్టపరిచారు. కాశ్మీర్ విషయమై పాకిస్తాన్‌తో చర్చలు జరుపడం సంభవించదని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే ఇండో పాక్ సంబంధాలు మెరుగవుతాయన్న మాటనర్థంలేదనీ మనకు ఆమోదనీయం కాదనీ ప్రధాని శ్రీ శాస్త్రి వెల్లడించారు.

పాకిస్తాన్ భూభాగములో ఒక్క అంగుళం మేరయినా మనకు అక్కరలేదు పాకిస్తాన్ కూడా భారత

యువజన సేవాసంఘం వార్షికోత్సవం

మహబూబునగర్. నవం 23

యువజన సేవాసంఘ, మహబూబు నగర్, వార్షికోత్సవము 15 వ తేదీ నవంబర్ రోజు జరుపబడినది. ఈ సమావేశమునకు శ్రీ పల్లెర్ల హన్మంత రావు యం. పి. గారు అధ్యక్షతవహించారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ యస్. యస్. అచంట ఐ. ఏ. యస్-గారు ముఖ్యఅతిథిగా ఆహ్వానించబడిరి. యువజనసేవాసంఘ అధ్యక్షులు శ్రీ పల్లెర్ల వినాయకరావుగారి పరిచయ వాక్కుల అనంతరము, కార్యదర్శి శ్రీ పాలమెల్లుని కృష్ణయ్యగారు వార్షిక నివేదిక సమర్పించినారు. శ్రీ పల్లెర్ల వినాయకరావుగారు సంఘం వతమున 50 రూపాయలు రక్షణనిధికి గాను కలెక్టరుగారికి సమర్పించినారు కలెక్టరుగారు సేవాసంఘం సాధించిన కార్యములను, వారి వుద్దేశ్యాలను, అభినందిస్తూ, సేవాసంఘానికి అభివృద్ధికిగాను 100 రూపాయలు తమ తరపున విరాళముగా ప్రకటించిరి. శ్రీ పల్లెర్ల హన్మంతరావుగారు యం. పి. యువకుల వుద్దేశించి, ఇంకను సంఘం సాధించవలసిన, విధులను విశదీకరించి వారు. వార్షికోత్సవ సందర్భమున నిర్వహించిన, వ్యాసరచన పోటీలు, తదితర ఆటలపోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి కలెక్టరుగారు బహుమతులు పంచి పెట్టిరి. తరువాత, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడినవి. బాలా బాలా సంఘం వారి మంచి కొన్ని వాట్యాలు ప్రదర్శింపబడినవి- యువజన సేవాసంఘంవారుపై హిందీ అను ఏకాంక వాటకమును, ప్రదర్శించినారు సేవాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ మహ్మదుహుసేన్ గారు, అతిథులకున్ను మరియు ప్రేక్షకులకున్నూ సంఘం తరపున కృతజ్ఞతాభివందనములు తెలియపరిచినారు. జాతీయ గీతములో సమావేశము ముగిసినది.

కరీంనగరంలో ఆంధ్రా బ్యాంకు శాఖ ఏర్పాటు

(గో. ప. వి.)

కరీంనగరం, నవం 23

కరీంనగరంలో ఆంధ్రా బ్యాంక్ శాఖ ఈనెల 18వ తేదీన స్థాపించబడినది. లక్ష్మీ పూజకు ముందు జిల్లాకలెక్టర్ శ్రీ సి. వి. రావు రిబ్బన్ కత్తిరించుటద్వారా దీనికి ప్రారంభోత్సవం జరిగినది. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జె. చొక్కారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో శ్రీ సి. వి. రావు ప్రారంభోపన్యాసమేస్తూ ఆర్థికముగా, పారిశ్రామికముగా వెనుకబడిన ఈ జిల్లాలో ఆంధ్రా బ్యాంకుశాఖ ద్వారా కరీంనగరము ప్రజలకు ఎంతయోలాభము ఉండగలదని ప్రకటించారు.

ఆంధ్రాబ్యాంకు చైర్మన్ శ్రీ ఎస్. దత్ స్వాగతము చెబుతూ 102 శాఖలతో ఆంధ్ర బ్యాంకు చేస్తున్న కృషిని వివరించారు, జనరల్ మేనేజర్, బ్యాంచి మేనేజర్ మున్నగు నిబృందిని పరిచయం గావించారు. శ్రీ బి. వి. చలపతిరావు, ప్రిన్సిపాల్ ఎస్. ఆర్. ఆర్. కాలేజ్ కూడా తమ శుభ సందేశము పొసంగిరి. శ్రీ జె. చొక్కారావు ప్రసంగిస్తూ, ఇదివరకిచట, స్టేట్ బ్యాంకు మాత్రమే పనిచేయుచున్నదనియు, ఇప్పుడు ఆంధ్రా బ్యాంకు రావడంతో ప్రజలకు చాలా సౌకర్యము చేకూరగలదనియు అన్నారు. జాతీయగేయముతో కార్యక్రమము సమాప్తమయినది. వర్తకులు అధికార అనధికారులు, ప్రముఖ పురజనులు పాల్గొని కార్యక్రమం విజయవంతము చేశారు.

వాహనాలకు కిరోసిన్ లైట్లు విషయంలో పోలీసు నిబంధనల సడలింపు రద్దు

హైదరాబాద్. నవంబరు 28

ఇటీవల కిరోసిన్ అభావం వల్ల సైకిళ్ళమీద స్వారీచేయువారికి ఇతర వాహనాల డ్రయివర్లకు వారి వాహనాల లైటింగు విషయములో కలుగజేయబడిన నిబంధనల సడలింపు రద్దు చేయడమైంది.

పోలీసు కమిషనర్ చేసిన ప్రకటన ప్రకారము 21(1) (డి) హైదరాబాదు నగర పోలీసు చట్టాన్ననుసరించి పబ్లిక్ రోడ్లలో, పబ్లిక్ స్థలాలలో ప్రయాణముచేయు వాహనాలు ఇన్నిన్ని లైట్లను ఈ ఈ స్థలాల్లో ఉంచాలన్న నిబంధనలను కిరోసిన్ అభావంవల్ల కొన్ని నెలలుగా సడలింప చేయబడ్డాయి ప్రస్తుతం కిరోసిన్ కావలసినంత దొరుకుతున్నది కావున ఇకమీదట సూర్యాస్తమయం తరువాత అర్ధగంటనుండి సూర్యోదయానికి అర్ధగంట పూర్వమువరకు ఏవాహనాలు కూడా లైట్లు లేకుండా ప్రయాణము చేయరాదు- ఈ నియమితకాలములో ఎవరేకాని లైట్లు లేకుండా ప్రయాణము చేసిన వారు హైదరాబాద్ నగర పోలీసు చట్టము 70వ సెక్షన్‌క్రింద శిక్షార్హులు.

చాంద్ర విశ్వావసు సం॥
మార్గశిర శుద్ధ పాడ్యమి
ఉ 10-2 జ్యేష్ఠ తె 4-29
ఉవ 9-4 మొ: 10-45 వరకు
చంద్రోదయః
(శాలివాహన శకము: 3-9-1887)
24-11-1965 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 నవంబరు 1965 బుధవారం

నాగ విద్రోహుల సమస్య

—o—

మణిపూరులోని ఉఖ్రుల్ సబ్ డివిజనుకు చెందిన ఒక గ్రామంలో నాగ విద్రోహులు యిటీవల జరిపినట్లు తెలిసిన దాడి పార్లమెంటు సభ్యులకు ఆందోళన కలిగించింది. మణిపూరులోని ఉఖ్రుల్ సబ్ డివిజనుకు చెందిన ఒక గ్రామంలో నాగవిద్రోహులు జరిపిన దాడి లోకసభలో ప్రభుత్వము దృష్టికి తీసుకొని రాబడినది; యీ విషయముపై లోకసభలో చర్చ గూడా జరిగినది. నాగ విద్రోహులు జరిపిన యీ దాడి మనకు ఆందోళన కలిగించడములో ఆశ్చర్యము లేదు; రెవరెండ్ మైకేల్ స్కాట్ శ్రీ జయప్రకాశ్ నారాయణల మధ్యవర్తిత్వము ఫలితముగా నాగ విద్రోహులు సంఘర్షణల విరమణ ఒప్పందము మీద సంతకాలు చేసినారు; భారత ప్రభుత్వము ఒప్పందానికి అంగీకరించినది. సంఘర్షణలను విరమించగలమని ఒప్పందము చేసుకొన్న తరువాత, ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి తిరిగి నాగ విద్రోహులు గ్రామాల మీద దాడులు జరుపడము, దోచుకొనడము, మన పోలీసు స్థావరాలమీద కాల్పులు జరుపడము, సంఘర్షణలకు తలపడడము చాలా తీవ్రమైన విషయము.

ఉఖ్రుల్ సబ్ డివిజనులోనే నవంబరు 18వ తేదీన హాల్యాంగ్ కుకీ అనేచోట మన పోలీసు స్థావరము మీద నాగ విద్రోహులు రెండు అంగుళాల మోర్టార్లు, బెన్ గన్ లు, రైఫిళ్ళతో దాడిచేసినారని, గంటసేపు జరిగిన యీ సంఘర్షణలో మన అస్సాం రైఫిల్ దళానికి చెందిన ఆరుగురికి స్వల్పమైన గాయాలు తగిలినవని దేశ వ్యవహారాల శాఖ సేట్ మంత్రి శ్రీ హాథీ లోకసభలో వివరించినారు. దేశ వ్యవహారాల శాఖ సేట్ మంత్రి శ్రీ హాథీ లోకసభకు తెలిపిన వివరాలను, పత్రికలలో ప్రచురితమగుచున్న తదితరమైన వార్తలను జాగ్రత్తగా గమనించినచో నాగ విద్రోహులకు శాంత్యభిలాష లేదని, పెద్దయెత్తు సంఘర్షణల కొరకు నాగ విద్రోహులు భారీ సన్నాహాలు చేసుకొనుచున్నారని స్పష్టము కాగలదు. నాగవిద్రోహులు విచ్చల విడిగా వాడుచున్న ఆయుధాలనుబట్టి వారికి బయటినుండి పెద్దయెత్తున ఆధునిక ఆయుధాల సహాయము గూడా అందుచున్నదని తెలియుచున్నది.

పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాలు నాగ విద్రోహులకు అన్ని విధాలా సహాయపడి వారిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించగలరని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వము జాగ్రత్తగా గమనించవలసి యుండును. నాగ విద్రోహుల పట్ల ప్రభుత్వము మెత్తని వైఖరిని అవలంబించడములేదని, మెత్తని వైఖరి ప్రశ్నేలేదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి లోకసభలో ప్రకటించినారు. నాగ విద్రోహులు మణిపూర్‌లో జరుపుచున్న దాడులను అరికట్టడానికి మణిపూర్ ప్రభుత్వము చర్యలు తీసుకొనగలదని గూడా శ్రీ శాస్త్రి వెల్లడించినారు. అయితే నాగవిద్రోహులతో కేంద్ర ప్రభుత్వము సాగించుచున్న సంప్రదింపులు చివరిదశలో నున్నవని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి తెలిపిన విషయము ముఖ్యమైనది. నాగ విద్రోహులతో చర్చలను నిరవధికముగా కొనసాగించడమువలన ప్రయోజనము లేదు. ఈ చర్చలను నిర్ణయాత్మకమైన ఒక స్థాయికి తీసుకొనివచ్చి పరిణామాలను ధైర్యముగా యెదుర్కొనడము యెంతో అవసరము.

నియాన్ సైన్ బోర్డులపై విధించిన నిబంధనలు

తొలగింపుకై అభ్యర్థన

హైదరాబాదు, నవం 23

రాష్ట్రవిద్యుచ్ఛక్తి సంస్థవారు నియాన్ సైన్ బోర్డులకు ఉపయోగించు విద్యుచ్ఛక్తిపై నిబంధనలువిధించడంవల్ల రాష్ట్రములో ప్రకటనలు చేయు సంస్థలవారికిది చాల ఆందోళనకరంగా పరిణమించింది.

నియాన్ సైన్‌లకుగాను ఖర్చుగు విద్యుచ్ఛక్తి విషయమై అధికారులు పొరబడుతున్నట్లు తోస్తున్నదని సభాఅండ్ కంపెనీవారి శ్రీ దానర్ తెలుపుచూ నాజీనిన్నటిదినముఒకపత్రికటనచేశారు.

1968 సంవత్సరపు జూన్‌తో అంతమగు 257 నెలల కాలానికి ఇంటనగరాలలో ఈ సైన్ బోర్డులు యీడు ఏ పద్దే నియాన్ సైన్‌లకు 14,400 యూనిట్ల విద్యుచ్ఛక్తి వినియోగమైందని, ఇది సగటున నెలకు 56 యూనిట్లగునని. ఒక రాత్రికి 1.87 యూనిట్లు లేక 1 నియాన్ సైన్‌కు ఒకరాత్రికి 0.208యూనిట్లు మాత్రము ఖర్చగునది ఆయన లెక్కచూపారు. దైనందిన వాడకం వస్తువుల అమ్మకంలో తదితర విషయాల్లో ఈ నియాన్ సైన్ బోర్డులు చేయు ఎనలేని సేవ దృష్ట్యా రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డువారు ప్రస్తుత ముందు నియాన్ సైన్ బోర్డుల విషయంలోనేమి ఇకమీదట ఏర్పాటుచేయబడు నియాన్ సైన్ బోర్డుల విషయంలోనేమి ప్రస్తుతము విధింపబడియున్న నిబంధనలు పాటించరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

జర్మనీలో ఇండియా తోలు బొమ్మలాటలు

స్టుట్‌గర్టు, నవం 23

ఇండియాలో అనాదిగా వస్తున్న కళ అయిన తోలుబొమ్మలాట పశ్చిమ జర్మనీలో బాగా ప్రసిద్ధికెక్కింది. ఇటీవలనే బుకారెస్టులో జరిగిన అంతర్జాతీయ తోలు బొమ్మలాటల ప్రదర్శనోత్సవాలలో ఉదయపూర్ నుంచి వచ్చిన భారతీయ బృందానికి ప్రథమ బహుమతి లభించింది.

ప్రస్తుత యీ బృందం స్టుట్‌గర్టులో పర్యటిస్తున్నది. ఇటీవలనే స్టుట్‌గర్టులో జరిగిన ఒక ప్రదర్శనను జర్మనులంతా విరగబడిచూశారు. "ఇది ఎంతో ఆశ్చర్యకరంగా వున్నది" అంటూ ప్రశంసా విమర్శకులొకరు వ్రాశారు. (యు. పి. యస్.)

ఎనిమిది రాష్ట్రాలలో కాటక పరిస్థితులు

లోకసభలో ఆర్థికమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవం 23

మైసూర్ మహారాష్ట్ర పంజాబ్ రాజస్థాన్ ఒరిస్సా ఉత్తరమధ్యప్రదేశ్ ప్రదేశ్ గుజరాత్‌లలో కాటక పరిస్థితులు ఏర్పడినటుల కేంద్రప్రభుత్వానికి తెలుపబడినదనినేడు లోకసభలో ఆర్థిక మంత్రిటి టి కృష్ణమాచారి ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ తెలిపారు. ఇంకా ఈ రాష్ట్రాలలో కాటకపరిస్థితులవల్ల పంటలకు కన్న నష్టమెంతో ఖచ్చితంగా మదింపు వేయడం జరుగలేదని ఇప్పటి అంచనాలబట్టి ఖరీఫ్ పంటలో ఈవేడు 8 మిలియన్ టన్నుల తగ్గుదల ఉండగలదని తెలుస్తున్నదన్నారు. రాష్ట్రప్రభుత్వాలు తగు సహాయతా చర్యలు తీసుకొంటున్నాయన్నారు.

హైదరాబాద్-విజయవాడ రోడ్డుపైగల సరూర్‌నగర్ వద్ద సౌత్ ఇండియా రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్వరచే జేసిక్ కెమికల్ అండ్ బయోలాజికల్ లేబొరేటరీస్‌కు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 21 న శంకు స్థాపన చేశారు. సిరిస్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఎస్. రాజు రాష్ట్ర మంత్రులు చెన్నారెడ్డి, వై. శివరామ్ ప్రసాద్ గారలను ఈ చిత్రంలో చూడవచ్చును.

శాస్త్రీయజ్ఞానానికి ద్వారాలు తెరిచేది ఇంగ్లీషుభాష

ఇంగ్లీషు భాషా బోధన సంస్థల ద్వితీయ వార్షిక సమావేశంలో డా॥ డి. ఎస్. రెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, నవం 23

భారతదేశములో ఇంగ్లీషుభాషను బోధించే సంస్థల ద్వితీయ వార్షికసమావేశం నేడు స్థానిక సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు భవనంలో ప్రారంభమైనది. 4 రోజులపాటుజరిగే ఈ సమావేశంలో భారత దేశములో ఇంగ్లీషు భాషను త్వరితంగా తక్కువ కాలములో ఎక్కువ మందికి బోధించే పద్ధతులపై చర్చ జరుగుతుంది.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు ఆధ్వర్యాన ఈ సమావేశం ఏర్పాటయినది. దేశములోని ప్రముఖ విద్యాసంస్థల డైరెక్టర్లు, భారత్‌లోని బిటిష్ కౌన్సిల్, ఫౌండేషన్ [illegible] ఈ సమావేశానికి హాజరయినారు.

ఈ సమావేశానికి నేడుఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా॥ డి. యస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రపంచ చరిత్రలో బహుశా కొన్నిమార్లుమాత్రమే ఇంగ్లీషుభాషా బోధనపై ప్రయోగాలు జరిగివుంటాయి. ప్రస్తుతం భారత దేశములో ఈ భాషా బోధన పట్ల జరుగుతున్న ప్రయోగాల స్థాయి అంతచురుకుగా వుందని డా॥ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఆధునిక శాస్త్రీయ జ్ఞానానికి సాంకేతిక శాస్త్రాల ద్వారాలను తెరిచేందుకు ఇంగ్లీషు భాష అనే తాళంచెవి మనకు ఉపయోగపడుతుంది. అలాంటి ప్రధానమైన భాషను నేర్చుకోడం, శాలేజీస్థాయిలలో విద్యార్థులకు తుణ్ణంగా, సమర్థవంతంగా, త్వరితంగా నేర్పించవలసిన అవసరం వుంది. ప్రతి విద్యాసంస్థలో ఇంగ్లీషు బోధించబడాలి అని డా॥ రెడ్డి వివరించారు.

ఇంగ్లీషు భాషా బోధనను వార్షిక సమావేశం ద్వారా, ఇతరశాఖా త్వరితంగా నేర్పించే ప్రయోగాల పట్ల ఇంగ్లీషు ఇనిస్టిట్యూట్ కృషి చేస్తున్నది. ఈ సమావేశం కొన్ని సిఫారసులు చేస్తుంది. వాటిని అమలు పర్చేముందు కేంద్ర - రాష్ట్ర విద్యా మంత్రిత్వ శాఖలు పరిశీలిస్తాయి.

ధాన్యం సరఫరా చేయవలసిందని మైసూర్ అభ్యర్థన

ఆంధ్ర, మద్రాస్ రాష్ట్రాలను కోరినట్టు శ్రీ నిజలింగప్ప వెల్లడి

బెంగుళూరు, నవం 23

ప్రస్తుత ఆహార ధాన్యాల క్లిష్టపరిస్థితిని యెదుర్కొడానికి మైసూర్‌కు ఆంధ్ర, మద్రాస్ రాష్ట్రాలు ధాన్యాన్ని సరఫరా చేయాలని మైసూర్ ప్రభుత్వం అభ్యర్థించింది.

వచ్చే అయిదారు నెలలకుగాను మైసూర్ రాష్ట్రానికి 1.5 లక్షల టన్నుల బియ్యాన్ని అందజేయవలసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని తాను కోరినట్టు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ నేడు చెప్పారు. మద్రాస్ ముఖ్యమంత్రిని కేంద్ర ఆహారమంత్రిని ఆహార ధాన్యాల సరఫరాకోసం తాను అభ్యర్థించానని ఆయన అన్నారు.

ఈరోజు అంతకు పూర్వమే జరిగిన మైసూర్ రాష్ట్ర పంచాయత్ రాజ్ అధికారుల సమావేశములో శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ రాష్ట్రములో 48.5 లక్షల టన్నుల ధాన్యం అవసరం వుండగా ప్రస్తుత పంటలవల్ల 21 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే లభించేఅవకాశం వుందని ఆయన వివరించారు.

"ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం"

జనరల్ అసెంబ్లీలో ఆమోదం

న్యూయార్క్, నవం 23

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిధిని, పూర్వపాలకేతిక సహాయనిధిని సమన్వయపర్చే 'ఐక్యరాజ్య అభివృద్ధి కార్యక్రమం' అనే నూతన విభాగాన్ని నేడు సమితి సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

ఈ అంశాన్ని ఓటింగ్‌కు పెట్టగా సోషలిస్టు దేశాలు గైర్‌హాజర్ అయ్యాయి. 98 ఓట్లు సముఖంగా [illegible] ఆమోదించారు. [illegible] 42 [illegible] ఈ విభాగం ద్వారా అంతర్జాతీయ వనరులను మరింత ప్రతిభావంతంగా వినియోగించే కార్యదర్శి ఉథాంట్ అన్నారు సభ్యులైన దేశాలు అత్యధికంగా సమితి నిధికి విరాళాలు ఇచ్చి ఈ విభాగం ద్వారా సువ్యవస్థితమైన ప్రపంచంకోసం కృషి చేసేందుకు తోడ్పడాలని ఉథాంట్ విజ్ఞప్తి చేశారు.

ఈ ఐక్యరాజ్య అభివృద్ధి కార్యక్రమం సంస్థకు అమెరికా ప్రతినిధి 'పాల్ హాఫ్‌మాన్ డైరెక్టర్ గా వుంటారు. ఈయనకు బ్రిటన్‌కు చెందిన డెవిడ్ ఓవెన్ సహాయకులుగా ఈ కార్యక్రమానికి అభివృద్ధి చెందుతున్న 19 దేశాల, 17 పారిశ్రామిక దేశాల ప్రతినిధులు వుంటారని తెలుస్తున్నది.

రాష్ట్రప్రభుత్వ ఎగ్జైజు శాఖల మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 23

రాష్ట్రప్రభుత్వ ఎగ్జైజు శాఖల మంత్రుల సమావేశము ఈ నెల 27వ తేదీన న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ సమావేశానికి కేంద్రప్రభుత్వ పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహిస్తారు. 1964 డిసెంబరులో రాష్ట్రఎగ్జైజు శాఖల మంత్రుల సమావేశం చేసిన నిర్ణయాలు, సిఫార్సులు ఎంతవరకు అమలు జరిపినదీ ఈ సమావేశంలో సమీక్షిస్తారు. పరిశ్రమలలో ఉపయోగించే నిమిత్తం బెల్లపు నీరు, అల్కహాలు వివిధరాష్ట్రాలకు ఎంతెంత కేటాయించడానికి వీలుటుందో ఈ సమావేశంలో పరిశీలిస్తారు 1965-66వ సంవత్సరం చెరుకుపంట కాలములో ఉత్పత్తి అయిన బెల్లపునీరు,అల్కహాలు నిల్వలనుబట్టి ఈకేటాయింపులు జరుగుతాయి. ఈరెండూ ఒక రాష్ట్రంనుంచి మరోరాష్ట్రానికి రవాణా చెయ్యడానికి ప్రభుత్వం అవలంబించే విధానము గురించి కూడా ఈ సమావేశములో పరిశీలించడం జరిగింది.

ఉపాధ్యాయుల దేశభక్తి

బొమ్మరస్‌పేట, నవం 23

దేశ అత్యవసర పరిస్థితులలో ఆహారసమస్య యొకటి. ఈ సమస్యను సాధ్యమైనంతవరకు చైతన్యవంతముగా దూరము చేయుటకుగాను కొడంగల్ తాలూకా బొమ్మరస్‌పేట లోని పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులగు శ్రీ విశ్వంభర్ రావుగారి అధ్యక్షతన 20 మందితో కూడిన ఉపాధ్యాయుల బృందము మరియు మా పాఠశాల విద్యార్థులలో ఒక అత్యవసర సమావేశమును తేది 17-11-65 రోజున ఏర్పాటుగావించి అందు ఉపాధ్యాయుల పాత్రను, వారి దేశ భక్తి వెల్లడి చేసినారు, ఉపాధ్యాయులందరు ఈ దిగువ రీతిని సమావేశమునందు తీర్మానమునుచేపి తమ వేదనను వెల్లడి చేసినారు వారమునకు ఒకపూట ఉపవాస పూని అట్టి మిగిలిన డబ్బును దేశరక్షణకు విరాళముగా ఇచ్చుటకు సభ్యులందరు ఏకగ్రీవముగా తీర్మానించినారు.

శాలిబండలో జనసంఘ కార్యాలయం

గోపాల్‌రావు ఠాకుర్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాదు, నవం 23

శాలిబండ మండల జన సంఘ కార్యాలయ ప్రారంభోత్సవము ఆంధ్ర ప్రాంత సంఘటన కార్యదర్శి శ్రీ గోపాలరావ్ ఠాకుర్ గారిచే ఆదివారము, 21-11-65 సా॥ 6 గం॥లకు జరుపబడింది. ఈ సందర్భమునుపురస్కరించుకొని వెనువెంటనే కార్యాలయ సమీపమున ఒక బహిరంగ సభ ఏర్పరచబడినది. ఈ సభకు మండల అధ్యక్షులైన శ్రీ మంగు శ్రీహరిగారు అధ్యక్షత వహించిరి. శ్రీ గోపాల్ రావ్ ఠాకుర్‌గారు, శ్రీ ఎ. లక్ష్మీ నారాయణ (అడ్వొకేట్)గారు, డా॥ ఎల్. ఎ. యస్. శర్మగారు ఇతర నాయకులు ఈ సభలో ఉపన్యసించిరి.

శ్రీ ఠాకుర్‌గారు తమ ఉపన్యాసములో భారత జవానులు చాలా ధైర్యసాహసములతో సరిహద్దులపై పోరాడి, పాకిస్తాన్‌కు మంచి గుణపాఠమును నేర్పి చి మన రాష్ట్ర గౌరవ [illegible] మన దేశము యొక్క [illegible] నున్నందున మన ప్రభుత్వము దానికి తగిన చర్యలు అయినంత త్వరలో తీసుకోవలసినదని మన ప్రభుత్వమును హెచ్చరించిరి.

"బనారసు హిందూ విశ్వవిద్యాలయము" యొక్క పేరును మార్చడానికి మన ప్రభుత్వము తీసుకొనిన చర్యలకు వారు విచారించుచు తమ వ్యతిరేకతను తెలిపారు. పంచమాంగదళము వారు, కమ్యూనిస్టులు మన రాష్ట్రము యెడల భక్తి, శ్రద్ధలను చూపవలసినదిగా వారిని హెచ్చరించుచు, ప్రభుత్వము కూడ వారిపైతగు చర్యలను తీసుకోవలసినదిగా కోరిరి. తమ ఉపన్యాసము ముగించుచు భారతీయ జనసంఘ కార్యకర్తలు మన రాష్ట్ర రక్షణకొరకై అన్ని విధముల తోడ్పడుటకు సిద్ధముగా యుండవలయునని వారు కోరిరి.

మండల కార్యదర్శి శ్రీ మిట్టా జనార్దన్ ధన్యవాదములర్పించిరి.

లండన్ మార్కెట్‌లో వాణిజ్య పద్ధతులు

భారతీయ అధికారుల పరిశీలన

లండన్, నవం 23

వివిధ దేశాల నుంచి సరకులను బ్రిటిష్ రాజధాని లండన్‌కు తీసుకు వచ్చి అమ్మే పద్ధతులను పరిశీలించే నిమిత్తం భారతీయ అధికారులూ, ఇంకా 11 దేశాల అధికారులూ ఈ వారంలో లండన్‌కు వచ్చినారు. కోవన్ హాగన్‌లో డేనిష్ సాంకేతిక సహకార మండలి ఏర్పాటు చేసిన వాణిజ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా యీ అధికారుల పర్యటనను బ్రిటిష్ విదేశ వ్యవహారాల శాఖ ఏర్పాటు చేసినది. వీరందరూ వర్తమాన దేశాలకు చెందిన సీనియర్ అధికారులు.

లండన్‌లో తేయాకు, కాఫీ గింజల వేలం పద్ధతిని ఈ అధికారులు చూచినారు. తేయాకు, కాఫీ, ఉన్ని, అమ్మకములను ఎక్కువ చేసే పద్ధతులను వివరించే ఉపన్యాసాలకు వీరు హాజరవుతారు. బ్రిటన్‌లో వాణిజ్య ప్రచార పద్ధతులను తెలుసుకుంటారు. బ్రాన్నెల్ కొత్త పట్టణం, ఆక్స్‌ఫర్డు, బ్రైటన్, ససెక్స్‌లో ఏర్పాటైన కొత్త విశ్వవిద్యాలయాన్ని కూడా ఈ ప్రతినిధులు చూస్తారు.

ధాన్యాల పాత్రను, వారి దేశ భక్తి వెల్లడి చేసినారు, ఉపాధ్యాయులందరు ఈ దిగువ రీతిని సమావేశమునందు తీర్మానమునుచేపి తమ వేదనను వెల్లడి చేసినారు వారమునకు ఒకపూట ఉపవాస పూని అట్టి మిగిలిన డబ్బును దేశరక్షణకు విరాళముగా ఇచ్చుటకు సభ్యులందరు ఏకగ్రీవముగా తీర్మానించినారు.

లేఖావళి

దేశ సంరక్షణ- చేనేతవారి కర్తవ్యం

ఆర్యా!

భారత-పాకిస్తాన్ యుద్ధ విరమణ జరిగినప్పటికీ, పాకిస్తానీయులు యుద్ధ విరమణను ఉల్లంఘిస్తూ భారత పరిహద్దులదాటి ప్రవేశించుటే గాక, దాడులుసాగిస్తూ, తాము పూర్వము నుండి చేస్తున్న రీతిగనే ఒడంబడిక భంగములను అనుసరిస్తునే యున్నారు విదేశీయులతో ఆయుధ సేకరణ నిమిత్తం మనప్రధాని శ్రీలాల్ బహద్దూర్ శాస్త్రి బంగారము నిల్వయున్న వారందరు బంగారు బాండ్లను కొని, దేశరక్షణనిధికి స్వేచ్ఛతో కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. రక్షణ నిధి సేకరణనిమిత్తం ప్రభుత్వం ఎన్నివిధాలను అమల్లో పెట్టినదో వాటికన్నిటికి ప్రజలు సర్వవిధముల తోడ్పడినవే ఆ పథకాలు విజయవంతము కాగలవు. పాకిస్తాన్- చైనా యుద్ధ ప్రమాదాలను తప్పించుకొనుటకు కావలసిన ఆయుధాలను సేకరించి, సర్వదా మన ప్రభుత్వం అప్రమత్తతతో మెలగుటకు దోహద మొసగగలదు. ప్రజలు ఎల్లప్పటికీ విస్మరించజాలని ముఖ్యాతి ముఖ్యమయిన విషయం.

చేనేతవారికి ఈనాడు నూలు సరసమయిన ధరలకు లభించడం కష్టం. నూలుతోసహా రంగులు రసాయనములుకూడా. వారు తయారు చేసిన బట్టలను మార్కెట్ లో మిల్లుబట్టలతో పోటీపెట్టి విక్రయించడం చాలా దుర్లభం. చేనేత బట్టలు విరివిగా అమ్ముడు పోయిననే కేవలం చేనేతపై ఆధారపడిన పారిశ్రామికులకుతగినంత కూలి లభించి వారికుటుంబ పోషణ జరుపుకోవడానికి వీలుంటుంది. చేనేత గుడ్డలు ఎప్పటికప్పుడు అమ్ముడుపోక నిల్వఅయిన చేనేత పారిశ్రామికులకు కూలిలభించడము దుర్లభమవుతుంది. వారికి సకాలములో కూలిలభించకున్న వస్తులు పడుకోవలసిన అవసరమొస్తుంది. వీరిలో దేశాభిమానం, దేశభక్తి అమితముగా వుంది. కాని వీరు [illegible] అధికారిక్యా చితిపోయియున్నా [illegible] నున్నందున మన ప్రభుత్వము దానికి తగిన చర్యలు అయినంత త్వరలో తీసుకోవలసినదని మన ప్రభుత్వమును హెచ్చరించిరి.

"బనారసు హిందూ విశ్వవిద్యాలయము" యొక్క పేరును మార్చడానికి మన ప్రభుత్వము తీసుకొనిన చర్యలకు వారు విచారించుచు తమ వ్యతిరేకతను తెలిపారు. పంచమాంగదళము వారు, కమ్యూనిస్టులు మన రాష్ట్రము యెడల భక్తి, శ్రద్ధలను చూపవలసినదిగా వారిని హెచ్చరించుచు, ప్రభుత్వము కూడ వారిపైతగు చర్యలను తీసుకోవలసినదిగా కోరిరి. తమ ఉపన్యాసము ముగించుచు భారతీయ జనసంఘ కార్యకర్తలు మన రాష్ట్ర రక్షణకొరకై అన్ని విధముల తోడ్పడుటకు సిద్ధముగా యుండవలయునని వారు కోరిరి.

మండల కార్యదర్శి శ్రీ మిట్టా జనార్దన్ ధన్యవాదములర్పించిరి.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ సంకుచిత అభిమానాలు

ఆర్యా!

అమరజీవి పొట్టి శ్రీరాములుగారి ఆత్మశక్తిచే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి పుష్కరం దాటిపోయింది. ఫజలాలీ కమీషన్ నివేదిక ననుసరించి భాషా ప్రయుక్త రాష్ట్రముల నిర్మాణము జరిగి ఆంధ్రప్రదేశ్ అవతరించి పది సంవత్సరములు కావస్తోంది. ప్రతి వత్సరము శాసనసభా సమావేశములు జరగడము రాజధానిగా హైదరాబాద్ ప్రతిష్ఠ పెరగడం ఎల్లరకు విశదమే.

జాతి, మత, కుల, వర్గ విభేదము లేని శ్రేయారాజ్య స్థాపన లక్ష్యముగా గల మనదేశ ప్రజలు నేటి అత్యయిక పరిస్థితులలో ఏకమాటపై, ఏకబాటపై కలిసిపోయి, చైనా, పాకిస్తాన్ వంటి కుటిలాత్ములకు గుణపాఠం చెప్పడం గర్వించదగినది.

అయితే నేటికి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర రాయలసీమ తెలంగాణా అనే పదాలు వివిధ రంగాలలో గోచరించడము విచారకరం. ముక్కోటి ఆంధ్రులు ఒక్కటే అని మహామహావులయిన దేశభక్తి కొండా వెంకటప్పయ్య, భోగరాజు సీతారామయ్య, ప్రకాశం పంతులు, దుగ్గిరాల, బులుసు సాంబమూర్తి, కాళీనాథుని నాగేశ్వరరావు ఎలుగెత్తి చాటారు.

నేడు తెలంగాణా పేరుతో ఎన్నో సంస్థలు ప్రభుత్వ పరంగాను, ప్రజా పరంగాను ఉన్నాయి. రాయలసీమ పేరుతో అనేక రంగాలలో సంస్థలు పనిచేస్తున్నాయి. మనమంతా ఆంధ్రులము అన్నమాట విస్మరించి నేను తెలంగాణా వాడిని ఇతను ఆంధ్రుడు అతను రాయలసీమవాడు అనే సంకుచిత భావాలతో అనేక ప్రదేశాలలో, అన్ని సంస్థలలో, కార్యాలయాలలో, శాసన సభ్యులలో,

కరీంనగర్ సమితి సమావేశం

కరీంనగర్, నవంబర్ 23

కరీంనగరం పంచాయతీ సమితి సర్వ సభ్య సమావేశం, కరీంనగరం సమితిలోని సల్లగొండ గ్రామంలో ఈ మధ్య జరిగింది. 1964-65 కు సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు మరియు 1966-67 బడ్జెటు మరియు 1965-66 రివైజ్డ్ బడ్జెట్, ఏక గ్రీవంగా ఆమోదించబడినవి సమితిలోని వి. ఎల్. డబ్ల్యు. ల కంపోస్టు ఉద్యమాన్ని సమీక్షిస్తూ, అర్హులకు మెరిట్ సర్టిఫికేట్లు ఇవ్వబడినవి. శ్రీ వి. రాములు, ఎమ్. ఎల్. ఏ. సమితి ప్రెసిడెంట్ శ్రీ ఇ. గోపాల్ రావ్ గారలు బహుమతి ప్రదానంచేశారు. కంపోస్టు కేంపెయిన్ సందర్భంగా 2,500 కంపోస్టు పిట్ లు తవ్వబడినవని సమితి అధ్యక్షులు తెలియజరచినారు. 15 వ డిసెంబర్ నుండి పంచాయతీ పన్నులను వసూలుచేయడానికి ప్రత్యేక ప్రత్యర్థీసుకోబడగలదన్నారు.

ఉప్పుల గ్రామంలో భుట్టో ప్రతినిధి

హుజూరాబాదు, నవం 23

సర్కారువారిచే ఇండస్ట్రియల్ ఎస్టేట్ కుగాను స్వీకరించిన భూమి గురించి గ్రామ పంచాయతిలో చర్చ జరుగుచుండగా గవర్నమెంటు ఉద్యోగి అయిన వి. ఎల్. డబ్ల్యు. వచ్చి మీరు బలాత్కారముగా నా సంతభూమిని తీసుకుంటే మాకు దిక్కులేదనుకున్నారు మేము భుట్టో గార్కి వాని అక్కడినుండి శాస్త్రి గారిని రదిలించి వేయగలము. యీ పిడుగు చాలా చాలా దుర్భాషలాడి అల్లరి చేసుకుంటు వెళ్ళిపోయినాడు. యీ సంగతిని స్థానిక మరియు జిల్లా పోలీసు వాళ్ళవారికి గ్రామ పంచాయతీ రిజల్యూషన్ ప్యాసుచేసి తెలిపినది.

ప్రకటన

నా క్లయింట్ కీ॥శే॥ సి. నాగయ్య గారి భార్య శ్రీమతి చెనిగపల్లి నర్సమ్మగారు 19-11-65 తేదీ యీ పత్రికలో ప్రచురించిన ప్రకటనలో అంజయ్యచే యివ్వబడిన విషయములన్నియు పూర్తి అసత్యములుగా తెలిసికొన్నది. అతను ఎవరో కూడా నా క్లయింటుకు తెలియదు. అట్టి అసత్యములు నా క్లయింటుకు గాని లేక ఆమె ఆస్తికి ఇంట నం: 19-1-178 కాని ఏవిధంగాను వర్తించవు. నా క్లయింటు భర్త చనిపోయిన తరువాత పై నపేర్కొన్న ఆస్తికి ఆమెయే పూర్తి హక్కు గలిగి అనుభవించుచున్నది. ఇతరులకు ఎవరికీ ఎట్టిహక్కు గాని, ఆక్షేపణగాని లేదు.

కె. వి. పండరినాథ్
బి.కామ్.ఎల్.ఎల్.బి. అడ్వొకేట్
రామ్‌కోట్, సుల్తాన్ బజార్,
హైదరాబాద్-1(ఆం.ప్ర)

కేన్సర్ నివారణకు కృషి

పశ్చిమ జర్మనీ పరిశోధనలు

బాంబర్గ్, నవం 23

